సూర్య
స్వేచ్ఛ దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 15 | మార్చి | 2025 | పేజీలు : 14





## కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ

3 లో

# కలర్... ఫుల్







సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం హోలీ వేడుకలను ప్రజలు అనందోత్సాహాలతో జరుపుకున్నారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా పరస్పరం రంగులు చల్లుకొని సంతోషంగా గడిపారు. కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. వీధులన్నీ రంగులతో రంగవల్లులుగా మారి కనువిందు చేశాయి. యువత కేరింతలు కొడుతూ

మిగతా 2లో..

- అంబరాన్నంటిన హోలీ సంబురాలు
- ఊరూవాడా... రంగుల వేడుక
- హోలీ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్లు,ప్రజాప్రతినిధులు
- తీన్మార్ స్టెప్పులతో దద్దరిల్లిన కమిషనరేట్ కార్యాలయం

## వరంగల్ నగరంలో కిలాడీ లేడి



బాలిక మిస్సింగ్ కేస్ లో బయటపడ్డ కిలాడీ లేడి ఘోరాలు

కార్పోరేట్ స్కూల్ పిల్లలు, సంపన్నుల కాలనీలు టార్గెట్

వరంగల్ ప్రతినిధి మార్చి14 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ నగరంలో డ్రగ్స్ కు, జల్సా లకు అలవాటు పడిన ఓ కిలాడీ లేడి స్కూళ్లకు వెళ్లే అమాయక ఆడపిల్లలను టార్గెట్ చేసింది.మత్తు మందులకు అలవాటుపడిన కిలాడీ లేడి మరి కొంతమంది ని కలుపుకొని ముఠాగా ఏర్పడి నగరంలో దారుణాలకు, బాలికల పై అత్యాచారాల కు, అకృత్యాలకు పాల్పడ్డారు.వీరు చేసిన ఘోరాలు వెలుగులోకి రావడం తో నగరం లో పిల్లల తల్లిదండ్రులకు వెన్ను లో వణుకు పుట్టిస్తుంది. వివారాల్లోకి వెళ్ళితే

మిగతా 2లో..

## బీఆర్ఎస్ బహిరంగ సభా స్థలి ఏర్పాట్లను పరిశీలించిన తన్నీరు హరీష్ రావు

2 లో



### పక్కాగా ముఖ్యమంత్రి

# పర్యటన ఏర్పాట్లు

సభా స్థలిని పరిశీలించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

5 లో





2 లో

## భూపాలపల్లి అడవుల్లో పులి సంచారం

మేడిపల్లి, రాంపూర్,కమలాపూర్,అడవుల్లో పులిసంచరించన ఆనవాళ్లు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారుల సూచన

# కలర్...ఫుల్...



















మొదటి పేజీ తరువాయి..

గ్రామాలు, పట్టణాలు, నగర వీధుల్లో బ్యాండు మేళాలతో బైక్ లపై ప్రదర్శన నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించగా ఆట పాటలతో సందడి చేశారు. శాఖల వారీగా ఉద్యోగులు సహచరుల ఇళ్ల కు వెళ్లి రంగులు పూశారు. వేడుకల్లో జిల్లా కలెక్టర్లు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు పి. ప్రావిణ్య, డాక్టర్ సత్యశారద కు స్వీట్లు అందచేసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కలె క్టర్లు లకు, సీపి లకు ఎమ్మెల్యే నాయి ని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. హోలీ సంబ రాల్లో పలు శాఖల అధికా రులు , సిబ్బంది , ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు. హోలీ పండుగ సందర్బంగా తీన్మార్ స్టెప్పులతో కమిషనరేట్ కార్యాలయం దద్దరిల్లింది. పోలీస్ అధికారులు, సిబ్బంది తీన్మార్ స్టెప్పులతో సందడి చేశారు. పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీసులు సైతం బ్యాండ్ వా యిస్తూ పోలీసుల్లో జోష్ ని నింప డంతో అధికారులు, సిబ్బంది ఉత్స హంగా స్టెప్పులు వేస్తూ పరస్పరం హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభా స్థలి ఏర్పాట్లను పరిశీలించిన తన్నీరు హరీష్ రావు



హనుమకొం డ, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య, ఏప్రిల్ 27 న వరంగల్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ను నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, దాస్యం వినయ్ భాస్కర్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్ల పై పార్టీ నేతలతో చర్చించి బహిరంగ సభ కు అవసరమైన మార్పులు, సూచనలు చేశారు. భారీ సంఖ్య లో ప్రజలు హాజరు కానున్న నేపథ్యంలో అవస రమైన ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చూడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు , పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ , ఉమ్మడి వరంగల్ బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.



## భూపాలపల్లి అడవుల్లో పులి సంచారం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 14 మేజర్ న్యూస్: భూపాలపల్లి అటవీ ప్రాంత గ్రామాలైన మేడిపల్లి, రాంపూర్,కమలాపుర్,అడవుల్లో పులిసంచరించన ఆనవాళ్లు కనిపించాయి. శుక్రవారం పులి అడుగుల ను అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియా ద్వారా అటవీశాఖ ప్రచారం నిర్వహించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులు జాగ్రత్తగా ఉండాలని, పశువుల గొర్ల కాపర్లు అడవుల్లోకి వెళ్ళద్దని సూచించారు. పులి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ నగరంలో కిలాడీ లేడి

మొదటి పేజీ తరువాయి..

రెండు రోజుల క్రితం వరంగల్ మిల్స్ కాలనీ పరిదిలో ఓ బాలిక మిస్సింగ్ జరిగింది. దీంతో బాలిక తల్లిదండ్రులు వెంటనే మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.రెండు రోజుల తర్వాత బాలిక తనంతట తానే ఇంటికి చేరుకుంది.ఈ విషయాన్ని పోలీసులకు తెలపగా అసలేం జరిగిందని బాలికను ప్రశ్నించగా మొత్తం వివరాలను వెల్లడించింది. కాగా తనను ఓ మహిళ కొన్ని రోజుల క్రితం పరిచయం చేసుకుందని,బయటకు వెళ్లామని చెప్పి తీసుకెళ్లిందని పేర్కొంది.ఆ తర్వాత ఏం జరిగిందో తనకు గుర్తు రావడం లేదని చెప్పింది.దీంతో పోలీసులు వెంటనే బాలికను హాస్పిటల్ కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించగా డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.డ్రగ్స్ గ్యాంగ్ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.ఈ దర్యాప్తు లో కిలాడీ లేడి గురించి విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి.హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొన్నాళ్లుగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాస ముంటోంది.సదరు మహిళ తనతోపాటు డ్రగ్స్ కు అలవాటు పడిన మరో నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడ్డారు. వీరంతా పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులను, సంపన్నుల కాలనీ లనుటార్గెట్ చేసుకుని దారుణాలకు పాల్పడ్డాతున్నారు.వీరు ప్రతి క్షణం వరంగల్లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద తరచూ రెక్కీ నిర్వహించేవారు.ఈ కిలాడీ లేడి స్కూళ్లకు వెళ్లే బాలికలతో మాటలు కలిపి పరిచయం పెంచుకుని, అమ్మాయిల తో రోజూ మాటలు కలిపి,పరిచయం పెంచుకుని అలా సరదాగా బయటకు వెళ్లామని నచ్చ చెప్పి తీసుకెళ్లేదని చేస్తోంది. ఆ సమయంలో బాలికలకు మత్తు పదార్థాలు ఇచ్చి అప్పటికే తన గ్యాంగ్ కు అనుకూలంగా ఉన్న మానవ మృగాలకు వారిని అప్పగిస్తోంది.కిలాడీ లేడీకి డబ్బు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసి, బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే సదరు కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడ నుంచి తీసుకొస్తుందో అక్కడే వదిలేసి వెళ్లిపోతారు.ఈ ముఠా వరంగల్ నగరం లో దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ పలువురు బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. నగరంలో దారుణాలకు ఒడి కడుతున్న కిలాడీ లేడి మిల్స్ కాలనీ పోలిస్ లు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.నగరంలో అయితే వీరి ఆకృత్యాలు తెలుసుకున్న బాలికల తల్లిదండ్రులు షాక్ అవుతున్నారు.ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



## తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి పితృవియోగం

### రాములు మృతదేహానికి నివాళులర్పించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి

తొర్రురు మార్చి 14 మేజర్ న్యూస్ (సూర్య): మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఆయన మరణవార్త తెలియగానే శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అరిపిరాల గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సుంచు రాములు మృతదేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, సుంచు రాములు మంచి వ్యక్తిత్వం కలిగిన గొప్ప మనసున్న వ్యక్తి అని ఆయన మరణం ఆయన కుటుంబానికి, స్నేహితులకు, గ్రామస్తులకు తీరని లోటు అన్నారు. ఈ క్లిష్ట పరిస్థితిలో వారి కుటుంబానికి నేను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, , తదితరులు, పాల్గొన్నారు.

## హోలీ సంబరాలకు ఓరుగల్లు నెలవు

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు ఏనుగుల రాకేష్ రెడ్డి



హనుమకొండ , మార్చి 14,మేజర్ న్యూస్ సూర్య: హోలీ సంబ రాలకు ఓరుగల్లు నెలవు అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్టీవోస్ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రముఖ తెలుగు యాంకర్ పల్లె రాములు, కార్మికులు , సెక్యూరిటీ సిబ్బంది స్థానికులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వసంత గమనంలో వచ్చే హోలీ రంగుల రంగోలి తెచ్చి ప్రజలందరినీ కోలాహలంతో నింపిందన్నారు. అందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## గరుడ వాహనంపై ఊరేగిన నరసింహుడు



గీసుగొండ మార్చి 14 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహా స్వామి వారి బ్రహ్మోత్స వాల్లో భాగంగా స్వామివారు పౌర్ణమి సందర్భంగా గరుడ వాహనంపై విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చక్రవ ర్తుల శ్రీనివాసా చార్యులు, కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు ,ఉ త్సవ కమిటీ చైర్మన్ కడారి రాజు, సభ్యులు ,అర్చకులు రామాచార్యులు, విష్ణు, ఫణీంద్రాచార్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

శాయంపేట, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కీ'శే' బాసని కైలాసం, కనక లక్ష్మి, రమాదేవిల జ్ఞాపకార్థం మాజీ ఎంపీపీ,తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ అడ్వైజరీ కమిటీ మెంబర్ బాసాని చంద్రప్రకాష్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు హోలీ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా చంద్ర ప్రకాష్ తల్లిదండ్రులు, భార్య రమాదేవి ల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వేసవికాలంలో మండల ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని, ఇలాంటి చలివేంద్రాలతో పాటు చల్లా ప్యాకెట్లను పంచడానికి స్వచ్ఛంద సంస్థలు కానీ వ్యాపారస్తులు గాని ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని





కోరారు. రానున్న మూడు నెలలు కూడా ఎండలు తీవ్రంగా ఉంటాయని ఎండలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని జిల్లాలలో, నియోజకవర్గాలలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వపరంగా అధికారులను అప్రమత్తత చేసి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చంద్ర ప్రకాష్ ని ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకు వచ్చి రవీంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, గాజర్ల అశోక్, నాయకులు బాసని రవి, మార్కండేయ, చిందం రవి, వలి హైదర్, గజ్జి ఐలయ్య, దుబాయ్ కృష్ణమూర్తి, జంగారెడ్డి, బాసని లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, సామల రవీందర్, మధుసూదన్, బాసని ప్రకాష్, వడ్డేపల్లి శ్రీనివాస్, గాజ చిరంజీవి, మారేపల్లి కట్టయ్య, రాజేందర్,భాసని వెంకటపతి, సదాశివుడు, నిమ్మల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ



గణపురం రూరల్,మార్చి 14 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహితగణపేశ్వరాలయం కోటగుళ్ల లో హెూలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మోదుగా తీగ దారి పూలతో స్వామివారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 13 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. హోలీ పండుగ పర్వదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.





## గీసుగొండలో ఘనంగా హోలీ వేడుకలు



గీసుగొండ మార్చి 14 మేజర్ న్యూస్ (సూర్య): మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడా చూసిన రంగులే కనిపించాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాళ్ల వరకు రంగులు పూసుకుంటూ ఏంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. కేవలం రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డాన్స్ లతో ఎంజాయ్ చేశారు.కొందరు పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని కెమికల్ రంగులతో ఆడకుండా సేంద్రీయ రంగులతో హోలీని సెలెబ్రేట్ చేసుకున్నారు.హోలీ వేడుకల్లో చిన్నారులు సందడి చేశారు.హ్యాపీ హోలీ అంటూ ఉదయం నుంచి పండుగ సంబరాలు చేసుకున్నారు.



# వైభవంగా ప్రారంభమైన ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

హసన్పర్తి, మార్చి 14, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి, కరీంనగర్ జాతీయ రహదారి ప్రక్కనగల ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) వైభవంగా ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం హోలీ పర్వదినాన ఈ జాతర ప్రారంభమై ఐదు రోజులపాటు కొనసాగుతుంది. శుక్రవారం నుంచి మంగళవారం వరకు జాతర జరుగును. హసన్పర్తి నుంచి వెంకటేశ్వర స్వామి భీమారం నుంచి అలివేలు మంగమ్మలు వచ్చేస్తారు. శుక్రవారం రాత్రి కళ్యాణం జరుగుతుంది. జాతర జరుగు దేవాలయం హసన్పర్తి పరిధిలో జాతర ప్రదేశం భీమారం పరిధిలో ఉండడం వల్ల ఈ జాతరను హసన్పర్తి భీమారం వాసులు ఉమ్మడి జాతరగా నిర్వహిస్తారు. శుక్రవారం సాయంత్రం హసన్పర్తిలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వరదన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పెంగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి లతోపాటు దేవస్థానం కమిటీ సభ్యులు, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఇతర పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి ప్రతిమను రథం మీద అధిరోహించారు. వెంకటేశ్వర స్వామిని రథంపై ఊరేగింపుగా తీసుకువచ్చారు. అలాగే భీమారం నుంచి అలివేలు మంగమ్మ తీసుకువచ్చి ఎర్రగట్టు గుట్ట దేవస్థానంలో ప్రతిష్టించారు. కళ్యాణం జరిపించారు. స్వామివారికి మధ్యప్రదేశ్ లోని సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి స్వామివార్లకు పట్టు వస్త్రాలను సమర్పించారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ఈవో కాకతీయ యూనివర్సిటీ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక దేవస్థానం కమిటీ



చైర్మన్ ఆరేల్లి వెంకటస్వామి, సభ్యులు శీలం రమేష్ కనపర్తి రాజు, పోతరాజు శ్యామల, చింతల రమేష్, సురేష్ విజేందర్, సదానందం శ్రీనివాస్, ఆలయ ప్రధాన పూజారులు వేదాంతం పార్థసారదాచార్యులు, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.





## హోలీ సంబరాల్లో పాల్గొన్న బల్దియా కమిషనర్

### అధికారులు సిబ్బంది తో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న కమిషనర్



వరంగల్ టౌన్, మార్చి 14 ,మేజర్ న్యూస్ సూర్య: హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం బల్దియా కమిషనర్ క్యాంపు కార్యాలయం లో వేడుకలు అట్టహాసం గా జరిగాయి. ఈ సందర్భం గా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే కుటుంబసభ్యులు, అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది తో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అధికారులు సిబ్బంది కమిషనర్ కు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ రాజేష్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ,ఈ ఈ లు రవి కుమార్ ,శ్రీనివాస్ ,డి ఈ లు రంగారావు, కృష్ణ మూర్తి ,ఏ ఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నాయిని ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

### అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి హోలీ వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే నాయిని

### కలెక్టర్,సీపీ కి హోలీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య: హోలీ పండుగ వేళ శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి వేడుక జరుపుకున్నారు.అనంతరం హనుమకొండ జిల్లా,వరంగల్ జిల్లా కలెక్టర్ లు పి.ప్రావీణ్య,డాక్టర్ సత్య శారద ,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.స్థానికంగా అధికారులతో కలసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఇంటికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించి హోలీ సంబరాల్లో పాల్గొని యువతను అలరించారు. వేడుకల్లో ఎమ్మెల్యే వారివెంట సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, ఈవి శ్రీనివాస్ రావు , నాయకులు, అధికారులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు





# హోలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య: హోలీ వేడుకల్లోవరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన కుటుంబ సభ్యుల సమేతంగా పాల్గొన్నారు.అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, పలు శాఖల జిల్లా అధికారులు, టి జి ఓ, టి ఎన్జి ఓస్, తదితర సంఘాలు, తోటి ఉద్యోగస్తులతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలను ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,గ్రేటర్ వరంగల్ నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ వి శ్రీనివాస్, నగర ప్రముఖులు కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి హోలీ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సహజమైన రంగులను వినియోగించి నందుకు అభినందించారు. హోలీ పండుగ ఐక్యతకు చిహ్నామని, జాతీయ సమైఖ్యతాభావంతో దేశంలో జరుపుకునే సంబరాల్లో హోలీ ఒకటని అన్నారు. తాను మొదటిసారి వరంగల్ లో హోలీ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. హోలీ పర్వదినం అందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని ఆకాంక్షించారు. వేడుకలో కలెక్టర్ కూతురు శ్రీయాన్షి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీయాన్షి అందరికి కుంకుమ తిలకం పెట్టి రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడం వేడుకలకు మరింత రంగులద్దింది.కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా అధికారులు, టీజీవో, టి ఎన్ జి ఓ స్ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉల్లాసంగా



జరుపుకున్నారు. జెడ్పి సీఈఓ రామీ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, డిపిఆర్ ఓ ఆయూబ్ అలీ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి కిరణ్మయి, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి ఫణి కుమార్, ఎన్జి ఓస్ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, హేమ నాయక్, సదానందం, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






## వెంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం

### శ్రీవారికి పట్టు వస్త్రాలు, చందన సుగంధ హారాలు సమర్పించిన జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

వెంకటాపురం నూగూరు మార్చి 14 సూర్య మేజర్ న్యూస్ : వెంకటేశ్వర కళ్యాణం కమనీయం అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శుక్రవారం ఆయన నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన పద్మావతి అలివేలు మంగ సమేత



శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సాంబశివరెడ్డి స్నేహలత దంపతులు హాజరయ్యారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకుని కళ్యాణానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు స్వామి వారిపై ఉన్న భక్తితో వెంకటేశ్వరుని కళ్యానం సందర్భంగా పట్టు వస్త్రాలు చందన సుగంధ హారాలు ఈరోజున సమర్పించినట్లు తెలిపారు సమాజ శ్రేయస్సు, సకల జనులకు మంచిని ప్రసాదించాలని దేవుడిని కోరినట్లు



సాంబశివరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ అజయ్ పురోహితులు సాంబశివరెడ్డి వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు కాగా ఈ సంవత్సరం స్వామివారి కల్యాణానికి వేలాది సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించారు.

## పక్కాగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు

స్టేషన్ ఘన్ పూర్, మార్చి 14 ,మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపర్యటన నేపథ్యంలో శుక్రవారం ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి శివారులో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఆర్డీఓలు వెంకన్న, గోపీరామ్, సంబంధిత అధికారులతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు సందర్శించి పర్యవేక్షించారు.ముందుగా హెలీప్యాడ్, సభా స్థలికి సంబంధించిన , ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులకు ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దిశానిర్దేశం చేశారు.డయాస్, గ్యాలరీ,రైలింగ్ లను, పార్కింగ్ స్థలం వద్ద, సభా ప్రాంగణానికి





కొంచెం దూరంలో తాగునీటి సౌకర్యం, అలాగే నీడ కోసం షామియానాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు సరిపడా ముందస్తు జాగ్రత్తలో భాగంగా అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు.సరిపడా సానిటేషన్ సిబ్బంది ని నియమించు కోవాలన్నారు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ వేళ....



## తీన్మార్ స్టెప్పులతో దద్దరిల్లిన కమిషనరేట్ కార్యాలయము



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 14 మేజర్ న్యూస్ సూర్య: హోలీ వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అధికారులు, సిబ్బంది తీన్మార్ స్టెప్పులతో శుక్రవారం సందడి చేసారు. హోలీ పండుగను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం పోలీస్ కమిషనరేట్ కార్యాలయముకు చేరుకున్న అధికారులు సిబ్బంది ముందుగా పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్కు అధికారులు, సిబ్బంది రంగులు పూయడంతో ప్రారంభమైన హోలీ సంబురాల్లో సిపితో పాటు డిసిపి, ట్రైనీ ఐపిస్తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది సైతం తమ స్థాయిలను మరిచి బ్యాండ్ వాయిద్యాల నడుమ తీన్మార్ స్టెప్పులతో హోలీ సంబురాల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్తో ఇతర పోలీసులు సైతం బ్యాండ్ వాయిస్తూ పోలీసులలో జోష్ని నింపడంతో అధికారులు, సిబ్బంది ఉత్సహంగా స్టెప్పులు వేస్తూ పరస్పసరం హోలీ పండుగ శుభాకాంక్షలు



తెలుపుకున్నారు. పోలీస్ కమిషనర్ను అధికారులు సిబ్బంది వారి భుజాలపై ఎత్తికొని పోలీసులు నృత్యాలతో కేరింతలు కొట్టారు. పండుగ వేళ పోలీస్ కమిషనర్ కు పోలీస్ సిబ్బందికి రంగులు రాసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ప్రతి నిధులు, సిబ్బంది సైతం పోలీసులతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గోని డీజే టిల్లు పాటలకు చిందేసారు. కార్యక్రమములో ఈస్జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏ.ఎస్పీ మనన్భట్, అదనపు డిసిపి సురేష్కుమార్తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

### పోలీస్ కమిషనర్తో హోలీ సంబురాలు జరుపుకున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే

హోలీ సంబురాల సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పోలీస్ కమిషనరేట్కు చేరుకోని పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ పరస్పర ఇరువురు రంగులు పూసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నా రు అనంతరం పశ్చిమ ఎమ్మెల్యే పోలీస్ కమిషనర్ తీన్మార్ స్టెప్పులు వేసారు. పశ్చిమ ఎమ్మెల్యే వెంట మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ఈ.వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండలో హోలీ సంబరాలు



నెక్కొండ,మార్చి 14: నెక్కొండ మండలంలో శుక్రవారం చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజలందరూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. రంగులు చల్లుకొని విధులు వెంట తిరుగుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. యువతులు, మహిళలు కూడా రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెక్కొండ మండల కేంద్రంలో హోలీ వేడుకలు ఘనంగా సాగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా వేడుకల్లో పాల్గొన్నారు.



## టేకుమట్లలో ఘనంగా హోలీ సంబరాలు

టేకుమట్ల మార్చి 14 మేజర్ న్యూస్ సూర్య : టేకుమట్ల మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాలలో చిన్నారులు, యువతీ యువకులు, మహిళలు, వర్తక వ్యాపారులు,రాజకీయ నాయకులు, పోలీస్ సిబ్బంది వివిధ సాంప్రదాయ రంగులు చల్లుతూ, నుదుట తిలకం దిద్దుతూ హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ స్థానిక పోలీస్ సిబ్బందితో, వివిధ పార్టీల నాయకులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల ప్రతీకగా ప్రతి సంవత్సరం జరుపుకునే హోలీ సంబరాలు ఆత్మీయ అనురాగాలను పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ సాంప్రదాయపద్ధంగా ప్రతి సంవత్సరం హోలీ సంబరాలు జరుపుకోవాలని,





ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. హోలీ సంబరాలలో స్థానిక ఏఎస్ఐ పింగిలి అమరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, విగ్నేష్, వలస సాయికుమార్, కానిస్టేబుల్ మహేందర్, పోలీస్ సిబ్బంది, వర్తక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.





## పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా హోలీ సంబరాలు





పరకాల ,మార్చి 14 మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలో శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. డప్పు చప్పులతో పరకాల బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ రాజధాని హోటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పరకాల పట్టణ ప్రజలకు కులమతాలకతీతంగా అందరికీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ రంగులు చల్లుకున్నారు. పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ ఈ హోలీ మన జీవితంలో మరిన్ని రంగులు అద్దాలని.. ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య రంగుల పండుగ సంబురాలను జరుపుకోవాలని కోరుకుంటూ పరకాల పట్టణ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ని మర్యాద పూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజీరెడ్డి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ, మడికొండ సంపత్ కుమార్, మార్క ఉమ రఘుపతి,బండి రాణి సదానందం,పసుల లావణ్య రమేష్, వెంకటస్వామి, మడికొండ శీను, ఒంటేరు సారయ్య, ఏకు రాజు , తోట రవీందర్, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి,ఒంటెరు శ్రవణ్,గడ్డం శివ,పబ్బ శ్రీనివాస్, ఒంటేరు శ్రావణ్ ,బొమ్మకంటి చంద్రమౌళి ,విష్ణు జైపాల్ ,గడ్డం శివ, మోహన్ ,అనిల్, సాదిక్ పాషా , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కాటారంలో ఘనంగా హోలీ సంబరాలు





కాటారం, మార్చి 14, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంతోపాటు గ్రామాలలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.



గురువారం రాత్రి ప్రధాన కూడలి వద్ద కాముని దాహనం నిర్వహించారు. ఉదయం నుంచి యువతి యువకులు, చిన్నారులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. హోలీ హోలీల రంగ హోలీ.. అంటూ చిందులు కూడా వేశారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కాటారం పోలీస్ స్టేషన్లో ఎస్సై అభినవ్ కు హోలీ శుభాకాంక్షలు తెలిపి రంగులు పోశారు. కొందరు మిత్రులు హోలీ సంబరాలు అనంతరం విందుల్లో మునిగి తేలారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అభినవ్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఆత్మకూరి కుమార్ యాదవ్, ఎనుగంటి శశిధర్ రెడ్డి, బాపు, అశోక్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు



## ఆదర్శలో అలరించిన ఫేర్వెల్ డే వేడుకలు

### పాదపూజతో భావోద్వేగానికి గురైన తల్లిదండ్రులు

కాటారం, మార్చి 14, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాసంస్థలో గురువారం రాత్రి నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకలు అలరించాయి. గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అంటూ చదువు నేర్పించిన గురువుల రుణం తీర్చుకోలేమంటూ.. మాతృదేవోభవ.. పితృదేవోభవ.. అంటు తల్లిదండ్రుల గొప్పతనంను వివరించిన తీరు ఆహుతులను కన్నీరు పెట్టించింది.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేసే విధంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో వారు భావోద్వేగానికి గురయ్యారు..ఈ సందర్భంగా ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేసినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ఎంతో మందిని దేశ , విదేశాల్లో ఉన్నత స్థానంలో నిలిచేలా కృషి చేస్తున్నమన్నారు. గత 35 సంవత్సరాలుగా సేవా దృక్పథంతో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, వేద పండితులు నాగరాజు శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చేపల వేటకు వెళ్ళి మత్స్యకారుడు మృతి

రాయపర్తి, మార్చి 14(మేజర్ న్యూస్ సూర్య): చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది మృతుని కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని మైలారం గ్రామానికి చెందిన బాధ వెంకన్న(39) గ్రామంలోని మారమ్మ కుంటలో మత్స్యకారులతో కలిసి చేపల వేటకు వెళ్ళాడు.తనతో పాటు వెళ్లిన మత్స్యకారులు ఇంటికి చేరారు.వెంకన్న ఎంతకీ ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు మత్స్యకారులతో కలిసి కుంటలో గాలింపు చర్యలు చేపట్టగా వెంకన్న వలలో చిక్కుకొని మృతి చెందాడు.



శుక్రవారం హోలీ పండుగ కావడంతో పండగ పూట వెంకన్న మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# హోలీ ప్రజల జీవితాల్లో
# రంగుల వెలుగులు నింపాలి







## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 14 ,మేజర్ న్యూస్ సూర్య:హోలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగుల వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంబరాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, మీడియా ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని ఆనందోత్సవాలతో రంగుల పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒకటి చేసే ఈ హోలీ పండుగ వేడుకలు ప్రజలందరి జీవితాలలో సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ హోలీ పండుగను జిల్లా ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. వేడుకలో ఆర్డీఓ గోపీరాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని ₹కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి రంగు బొట్టు పెట్టారు. అలాగే వారందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరంఅలాయ్‌బలాయ్ తీసుకొనిధూంధాంగా సంబరాలు చేసుకున్నారు.

# కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో
# హోలీ సంబరాలు

## ఉత్సాహంగా పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు



హనుమకొండ, మార్చి 14 ,మేజర్ న్యూస్ సూర్య: హోలీ పండుగ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తన క్యాంపు కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, టీజీవో ప్రతినిధులు, అధికారులతో కలిసి హోలీ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ను కలిసి స్వీట్స్ అందజేసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఉద్యోగులతో కలిసి హోలీ సంబరాల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి ప్రావీణ్య మాట్లాడుతూ, చెడుపై విజయమే హోలీ అర్థం అని, ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. జగన్ మోహన్ రావు, హనుమకొండ టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రావు, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆకవరం శ్రీనివాస్ కుమార్, మేన శ్రీను, యం. కిరణ్మయి, శ్రీప్రియ, పవిత్ర, శ్రీ లక్ష్మి, హేమలత, ఫణి కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, అప్పయ్యా, నవీన్ కుమార్, కోల రాజేష్, శ్రీనివాస్, మాధవ రెడ్డి, రఘుపతి రెడ్డి, వాసం శ్రీనివాస్, విక్రమ్, శ్రీనివాస్ రావు, వినోద్, సంతోష్, సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.





## తేజస్విని రెడ్డి ని సన్మానించిన ఎమ్మెల్యే నాయిని

### గ్రూప్-1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించిన తేజస్విని రెడ్డి



హనుమకొండ, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్-1 పరీక్ష ఫలితాలలో 532.5 మార్కులు సాధించిన తేజస్వి రెడ్డిని శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.వరంగల్ పశ్చిమ నియోజవర్గ పరిధిలోని 57 వ డివిజన్ పరిధిలో గాంధీనగర్ కాలనీకి చెందిన జిన్నా విజయ్ పాల్ రెడ్డి హేమలత దంపతుల కుమార్తె తేజస్విని రెడ్డి ఇటీవలే విడుదలైన గ్రూప్ -1 పరీక్ష ఫలితాల్లో 532.5 మార్కులు సాధించగా విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి తేజస్విని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో గ్రూపు-2 మొదటి ప్రయత్నంలోని మండల పంచాయతీ కార్యదర్శిగా ఎంపికైన విషయం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు.ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, భవిష్యత్ లో తేజస్వినికి అండగా నిలుస్తామని ఎమ్మెల్యే నాయిని హామీ ఇచ్చారు.కూతురు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలకు ప్రోత్సహించిన తేజస్విని తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్,నాయిని లక్ష్మా రెడ్డి ,డివిజన్ వాసులు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## మండల వ్యాప్తంగా హెూలీ వేడుకలు







తరిగొప్పుల మార్చ్ 14 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు రంగురంగుల కలర్స్ ను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతల కొడుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఆనందంగా గడిపారు మండల కేంద్రంలోని ప్రధాన కూడలల్లో నృత్యాలు చేస్తూ చిన్న పెద్ద లింగభేదం లేకుండా ఒకరికొకరు రంగ వల్లులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు చిన్నారులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి అన్ని గ్రామాలలో మహిళలు,పురుషులు చిన్నారులు పెద్ద ఎత్తున హెూలీ వేడుకలు జరుపుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు యువకులు డప్పు చప్పులతో వీధులలో తిరుగుతూ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఇట్టి కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా స్థానిక ఎస్సై శ్రీదేవి బందోబస్తు నిర్వహించారు.

## చెన్నారావుపేట మండలంలో ఘనంగా హెూలీ సంబరాలు.



చెన్నారావుపేట, మార్చి 14,మేజర్ న్యూస్ ( సూర్య):చెన్నారావుపేట మండలంలో అన్ని గ్రామాలలో యువకులు పిల్లలు పెద్దలు అన్ని వర్గాల ప్రజలు ఆనంద కేరింతలు కొడుతూ హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజేష్ రెడ్డి యువకులతో హెూలీ జరుపుకున్నారు.

# మహబూబాబాద్ సబ్ జైల్లో హెూలీ సంబురాలు






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి14, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ సబ్ జైల్లో హెూలీ సంబురాలు ఘనంగా జరిగాయి. జైలర్ మల్లెల శ్రీనివాసరావు, సిటిజన్ ఫోరమ్ జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు లు వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషిలో ఉన్న రాక్షస ప్రవృత్తిని దహనం చేస్తూ ప్రేమాఆప్యాయతలతో జరుపుకునే హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. మనిషిలో దాగివున్న నేరప్రవృత్తి అంతమై నేర అవినీతి రహిత సమాజం కోసం అందరూ కృషి చెయ్యాలన్నారు. హెూలీ పండుగ పరమార్థం కూడా ఇదే అన్నారు. అనంతరం జైల్లో మిఠాయి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో జైలు సిబ్బంది సిరి ప్రసాద్, చీర వెంకన్న, జితేంద్ర ప్రసాద్, జైపాల్ రెడ్డి, విజయ్, మురళి, పోషిని జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గూడ లో ఘనంగా హెూలీ వేడుకలు.







కొత్త గూడ,మార్చి 14 (మేజర్ న్యూస్ (సూర్య)మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఎక్కడ చూసిన రంగులే కనిపించాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాల్ల వరకు రంగులు పూసుకుంటూ ఏంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. కేవలం రంగులతోనే కాకుండా రెయిన్ డాన్స్ లతో ఎంజాయ్ చేశారు.కొందరు పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని కెమికల్ రంగులతో ఆడకుండా సేంద్రీయ రంగులతో హెూలీని సెలెబ్రేట్ చేసుకున్నారు.హెూలీ వేడుకల్లో చిన్నారులు సందడి చేశారు.హ్యాపీ హెూలీ అంటూ ఉదయం నుంచి పండుగ సంబరాలు చేసుకున్నారు.









## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దామెర:సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని ల్యాదెళ్ళ శివారులో శుక్రవారం దామెర ఎస్ఐ కొంక అశోక్ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మూడు ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తుండగా అనుమానంతో వాటిని నిలిపి వివరాలు సేకరించగా కమలాపూర్ మండలం జూజూ నగర్ నుంచి వరంగల్ కు ఇసుక తరలిస్తున్నట్లు వాటికి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో లేనట్లు గుర్తించి వెంటనే మూడు ట్రాక్టర్ లతో పాటు డ్రైవర్ లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన్నట్లు ఎస్ఐ కొంక అశోక్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

### బి ఆర్ టి యు ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు



నర్సంపేట, మార్చి 14,మేజర్ న్యూస్ (సూర్య):భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు) ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ఘనంగా హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మిక కుటుంబాలలో అన్ని రంగులు కలిసి పోయిన విధంగా తమ జీవితాలలో కూడా కష్టసుఖాలు తేడా లేకుండా జీవనం కొనసాగించాలని వారి కుటుంబాలు ఆనందోత్సాహం తో ఉండాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ,భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి ఆనంతగిరి రవి, పట్టణ అధ్యక్షులు రుద్రరాపు పైడయ్య,మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్, పులిగిల్ల యాదగిరి,రమేష్,ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

### మండలం లో ఘనంగా హెూలీ సంబరాలు





శాయంపేట, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో వాడ వాడల యువకులు,పిల్లలు, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గ్రామ యువకులతో ఎస్సై జక్కుల పరమేష్ తన సిబ్బందితో కలిసి హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. మండలంలోని జర్నలిస్టులు కూడా హెూలీ వేడుకలు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో భాషని ప్రకాష్, వడ్డేపల్లి శ్రీనివాస్, నరహరిశెట్టి రామకృష్ణ, కోమటి రాజశేఖర్, ఉప్పు రాజు, బాసని విద్యాసాగర్, తుమ్మ ప్రభాకర్, మార్త రాజు, మారుతి, జర్నలిస్టులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో రిలే నిరాహార దీక్ష





వరంగల్ ప్రతినిధి మార్చి14 మేజర్ న్యూస్(సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు.వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ట రాజశేఖర్ అధ్వర్యంలో రిలే నిరహార దీక్ష శుక్రవారం నాటికి ఐదవ రోజుకు చేరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాదిగ ఉద్యోగుల సమైక్య వరంగల్ జిల్లా ఇన్చార్జి పల్లె ఉదయ్ మాదిగ హాజరైయ్యారు.ఈ సందర్భంగా రిలే నిరహార దీక్ష ను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా హెూలీ జరుపుకుంటున్న తరుణంలో మాదిగల ఆవేదను అర్థం చేసుకోవలసిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉందన్నారు. మాదిగలకు నిజమైన రంగుల పండుగ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సామాజికంగా,న్యాయ బద్ధంగా ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు జనాభా తమాషా ప్రకారం వర్గీకరణ చేసినప్పుడే అని స్పష్టం చేశారు.వర్గీకరణ అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోఎమ్ ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,మండల ఇన్చార్జి ఇసంపెల్లి రాజు మాదిగ,జన్ను ఆనంద్ మాదిగ,జిల్లా నాయకులు జన్ను మాణిక్యం, హనుమకొండ చేరాలు మాదిగ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ లు జర్నలిస్టులు హెూలీ సంబరాలు





నడి కూడ మార్చి 14 మేజర్ న్యూస్ సూర్య: పరకాల పోలీస్ స్టేషన్ లో పోలీసులు మరియు నడి కూడ మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. పోలీసులు జర్నలిస్టులు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పోలీస్ కుటుంబీకుల చిన్నారులు జర్నలిస్టుల తో హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. పలు రాజకీయ పార్టీ నేతలు జర్నలిస్టులకు రంగులు పూసి హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీసులు దేవేందర్ రాజన్న నాగరాజు ఐలయ్య మరియు జర్నలిస్టులు భోజ శ్రీనివాస్ రెడ్డి చిర్ర సతీష్ గూడెల్లి కార్తీక్ బండారి గిరి ప్రసాద్ నారగాని రమేష్ గడ్డం బాలరాజు ముక్కెర చిరంజీవి అయిలి విజయ్ చుక్క సతీష్ బెజ్జంకి రాజేందర్ రజనీకాంత్ బొమ్మ అశోక్ రాజు సుదర్శన్ తదితరులు పాల్గొని పోలీస్ సంబరాలు జరుపుకున్నారు.

## ఉత్సాహంగా హెూలీ సంబరాలు



మరిపెడ,మార్చి 14,మేజర్ న్యూస్(సూర్య): మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పండుగ వేడుకల్లో సందర్భంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకొని ఒకరిని ఒకరు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పలు గ్రామాలలో యువకులు కోడిగుడ్లు టమాటాలు తో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు





# ఉల్లేపల్లిలో అంగరంగ వైభవంగా మల్లిఖార్జునస్వామి కల్యాణమహెూత్సం



## - పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

మరిపెడ,మార్చి 14,మేజర్ న్యూస్(సూర్య):హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తుల శివనామస్మరణ మధ్య మల్లిఖార్జున స్వామివారి కల్యాణమహెూత్సం కమనీయంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గుట్టపై మల్లికార్జున స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా సాగింది. మంగళవాయిద్యాలు,భక్తుల జయజయ ధ్వానులు,వేద మంత్రోచ్చారణ నడుమ తాలిబొట్టు ధారణ.. తలంబ్రాల పర్వంతో పరమేశ్వరుడి కల్యాణం వేడుకగా సాగింది.ఆలయ వంశపారంపర్య నిర్వాహకులు రామడుగు అచ్యుత్రావు,సునిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ వేడుకలు భక్తజనం మధ్య కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ,వేలాది మంది భక్తులు తన్మయత్వంతో చేసిన శివనామ స్మరణలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.కల్యాణ మహెూత్సవంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాకారాలు కొబ్బరి, మామిడాల తోరణాలు, వివిధ రకాల పూలతో అందంగా అలంకరణ చేయడంతో భక్తులను ఆకట్టుకుంది.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# రంగులతో తడిసిన నర్సంపేట





నర్సంపేట, మార్చి 14,మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో గ్రామాలలో పెద్దలు, యువకులు, యువతులు, చిన్న పిల్లలు మరియు అన్ని వర్గాల ప్రజలు వయసు తో సంబంధం లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందంలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నర్సంపేట పట్టణంలో మీడియా ప్రతినిధులు ఏసీపి,మరియు రాజకీయనాయకులతో కలిసి హెూలీ సంబరాలు జరుపుకున్నారు,బిజెపి పట్టణ పార్టీ ఆద్వర్యంలో హెూలీ సంబరాలు జరుపుకున్నారు, సిటిజన్ క్లబ్ లో పట్టణ పుర ప్రముఖులు హెూలీ సంబరాలు జరుపుకున్నారు.

# ఉత్సాహంగా హెూలీ వేడుకలు



భీమదేవరపల్లి, మార్చి 14(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా హెూలీ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వయస్సు తో సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరినొకరు రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నపిల్లలు బాటిళ్లలో రంగులు కలిపి ఒకరికొకరు చల్లుకున్నారు. మరి కొందరు సహజ సిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారు చేసిన రంగులను చల్లుకున్నారు. పలు గ్రామాల్లో కొందరు యువకులు కోడిగుడ్లు, టమాటాలు కొట్టుకొని హెూలీ వేడుకలు జరుపుకున్నారు.గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున హెూలీ వేడుకలు జరుపుకొని సంతోషం వ్యక్తం చేశారు. యువకులు డప్పు చప్పుళ్లతో వీధుల్లో తిరుగుతూ హెూలీ వేడుకలు నిర్వహించారు. చిన్నపిల్లలు సైతం రంగులను పూసుకుని తమ సంతోషాన్ని, ఆనందాన్ని పొందారు. మండలంలో ఈ హెూలీ వేడుకలు కుల మతాలకు అతీతంగా సంతోషంగా జరుపుకున్నారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపి ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు.

# విద్యార్థుల అరెస్టు అక్రమం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి..







ధర్మసాగర్ మార్చి 14 (మేజర్ న్యూస్) ఏబిసిడి వర్గీకరణ అనంతరం ఉద్యోగాలు భర్తీ చేపట్టాలని కోరుతూ ఉద్యమం చేస్తున్న ఉస్మానియా విద్యార్థులను అరెస్ట్ చేయడాన్ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ఖండించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం లో ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలో నాయకులు శ్రీనివాస్, బొడ్డు శాంతి సాగర్ లో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నేతృత్వంలో చేపడుతున్న దీక్షలు ఆరవ రోజుకు చేరుకుగా ప్రభుత్వ మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మనది ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్, జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్, మాచర్ల బాబు ,సుమన్, రాజు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరం గా హోలీ వేడుకలు



ధర్మసాగర్ మార్చి 14 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో రంగుల పండుగ హోలీ ని సంబరంగా జరుపుకున్నారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులు వారి వారి పార్టీ రంగులను చల్లుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నుండి ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి బైరపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్మించుకున్నాడు.

## ఉపాధి హామీ కూలీలకు ఉచిత వైద్య పరీక్షలు..
## ఓ ఆర్ ఎస్ మరియు మందులు పంపిణీ..



పరకాల రూరల్ మార్చి 14 మేజర్ న్యూస్ సూర్య: మండల మెడికల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు పరకాల మండలం నాగారం ఏఎన్ఎం ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ఉపాధి హామీ కూలీలకు బిపి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం వారికి వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు అనంతరం ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ మరియు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం కోమల మరియు ఆశా వర్కర్లు ఈర్ల కేత ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో
## ఘనంగా హోలీ సంబరాలు





మరిపెడ, మార్చి 14,మేజర్ న్యూస్(సూర్య): వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మరిపెడ వాసవి క్లబ్ ఆవరణలో రంగులతో ఒకరినొకరు పూసుకుంటూ మరిపెడ పట్టణ వ్యాపారస్తులకి ప్రజలకి శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు నిర్వహించారు. మహిళలు నృత్యాలు చేశారు. ఈ వేడుకలలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా స్త్రీలు పురుషులు కలిసి సంబరాలు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల నాగేశ్వరావు,భరత్, కిరణ్,నగేష్,వెంకటేశ్వర్లు, వాసవి, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయం

## సామాజిక న్యాయానికి కట్టుబడిన పార్టీలకు అభినందనలు
## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



వరంగల్ ప్రతినిధి మార్చి14 మేజర్ న్యూస్ ( సూర్య)రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా క్రింద ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ నుండి అద్దంకి దయాకర్, కే. శంకర్ నాయక్, విజయశాంతి,సిపిఐ నుండి నెల్లికంటి సత్యం యాదవ్ ,బిఆర్ఎస్ నుండి దాసోజు శ్రవణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి ప్రకటించి,వారికి ధ్రువీకరణ పత్రాలు అందించడం పట్ల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికైన ఎమ్మెల్సీలకు అభినందనలు తెలిపి శాసనమండలిలో బడుగు బలహీన వర్గాల గొంతుక వినిపించి హక్కుల సాధనకు అంకితభావంతో కృషి చేయాలని కోరారు. ఒకఎస్సి,ఒకఎస్టీ,ముగ్గురుబీసీలు ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నికవడం ఇటీవల కాలంలో సామాజిక న్యాయం కోసం జరుగుతున్న పోరాటాలకు ప్రతిఫలంగా భావిస్తున్నామన్నారు. మేమెంతో మాకంతా నినాదంతో బీసీ సంఘాలు చేస్తున్న పోరాటాలకు రాజకీయ పార్టీలు స్పందించి తదనుగుణంగా అభ్యర్థులను నియమించి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే టట్టు చేసిన కాంగ్రెస్, సిపిఐ,బిఆర్ఎస్ పార్టీల నాయకత్వాలకు వెంకట్రాములు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీలు రాజకీయాలకతీతంగా సంఘటితమై మరింత ఐక్యతతో రాజకీయ సామాజిక ఆర్థిక పరమైన డిమాండ్స్ సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు .బీసీలకు స్థానిక సంస్థలలో,విద్యా ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కోసం, దేశ వ్యాపితంగా జనగనలో కులగణన కోసం ,చట్టసభలలో 50% రిజర్వేషన్ ,మహిళా రిజర్వేషన్ల లో బీసీ కోటా కోసం, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం సమైక్య పోరాటాలకు సిద్ధం కావాలని వెంకట్రాములు బీసీలకు పిలుపునిచ్చారు.

# పాలకుర్తి లో ఘనంగా హోలీ వేడుకలు.



పాలకుర్తి మార్చి 14 (మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడ చూసిన రంగులే కనిపించాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్ద వాల్ల వరకు రంగులు పూసుకుంటూ ఏంతో ఆనందంగా పండుగను జరుపుకున్నారు. కేవలం రంగులతోనే కాకుండా రెయిన్ డాన్స్ లతో ఎంజాయ్ చేశారు. కొందరు పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని కెమికల్ రంగులతో ఆడకుండా సేంద్రీయ రంగులతో హోలీని సెలెబ్రేట్ చేసుకున్నారు. హోలీ వేడుకల్లో చిన్నారులు సందడి చేశారు. హ్యాపీ హోలీ అంటూ ఉదయం నుంచి పండుగ సంబరాలు చేసుకున్నారు. పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి లకు పాలకుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు రంగు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా తలకుర్తి క్రాంతి ఆధ్వర్యంలో యువకులు పెద్ద ఎత్తున హోలీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు చెరుపల్లి అశోక్, కొత్తకొండ వాసు, అబ్బోజు యాకస్వామి, గజ్జి సంతోష్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జలగం కుమార్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి మార్చ్ 14 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం,దర్ధపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జలగం కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని మెడిసిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం హాస్పిటల్‌కు వెళ్లి జలగం కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఆయన త్వరగా కోలుకోవాలని,కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,ఏ విధమైన సహాయం కావాలన్నా అందు బాటులో ఉంటానని అన్నారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యంతో సమావే శమైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జలగం కుమార్ కు మెరుగైన వైద్యం అందించా లని,అత్యున్నత చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

## పట్టించుకునే వారు లేక వృద్ధురాలు ఆత్మహత్య



భీమదేవరపల్లి, మార్చి 14(మేజర్ న్యూస్ సూర్య):వృద్ధాప్యంలో ఉన్న తనను ఎవరూ చూస్తలేరని ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు రత్నగిరి గ్రామానికి చెందిన గుండెల్లి వెంకటమ్మ (70) భర్త వెంకటయ్య దంపతులకు మోహన్, కుమారస్వామి సంతానం. మోహన్ గ్రామంలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నాడు. చిన్న కుమారుడు కుమారస్వామి తన కుటుంబంతో రామకృష్ణాపూర్ లో ఉంటున్నాడు. కాగా మృతురాలు వెంకటమ్మ భర్తతో కలిసి గ్రామంలో కుమారులతో కాకుండా వేరుగా ఉంటున్నారు. వెంకటమ్మ వృద్ధాప్య సమస్యలతో తరచూ బాధపడుతుండేది. తనను పట్టించుకునే వారు లేక మనస్థాపం చెందిన వృద్ధురాలు గురువారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ఈ మేరకు చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. వంగర ఎస్ఐ దివ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### చిట్యాల రామచంద్రం చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించిన సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొట్టగట్టు మల్లయ్య



పాలకుర్తి మార్చ్ 14 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి పట్టణ మాజీ సర్పంచ్, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ మనుమడు, చిట్యాల రామచంద్రం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. విషయం తెలుసుకున్న, సామాజిక తెలంగాణ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య.. నేడు వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుమారుడు సంపత్ కోడలు తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేతను పరామర్శించారు. వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. వారి వెంట, సూర్యాపేట జిల్లా సామాజిక కార్యకర్త పోరెళ్ల లక్ష్మయ్య, షేక్ కాశీం, సిపిఐ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబన్న, పాత్రికేయులు వన్నాల ధనుంజయ, తదితరులున్నారు.

## సోమనాథుడు అసామాన్య కవి, తెలంగాణ ఆదికవి, విశ్వకవి





### ఆనాడే ప్రజల భాషకు కావ్య గౌరవం కల్పించిన సవ్యసాచి సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని భావి తరాలకు అందించాలి

### ఇదీ స్థానికుల మనోభావం... అతిథుల ఆశాభావం

### పాలకుర్తిలో ఘనంగా సోమనాథుడి 786వ దీపారాధన

పాలకుర్తి మార్చి 14 మేజర్ న్యూస్ (సూర్య)సోమనాథుడు అందరి వంటి కవి కాదు. అన్నింటా ఆరితేరిన అసామాన్యుడు. తెలంగాణ ఆదికవి. తెలుగు భాషలో తొలి స్వతంత్ర కవి. ఆయనకు ముందు అందరూ అనువాద కవులే. సోమనాథుడు అష్ట భాషా కోవిదుడు. ప్రతిభా శాలి, ప్రయోగ శీలి. ప్రగల్బ ప్రదర్శన లేని వాడు. జాను తెలుగులో వ్రాసి ప్రజల భాషకు కావ్య గౌరవం కల్పించాడు. భాష, భావం, వస్తువు, ఇతివృత్తం, పాత్రలు, ఛందస్సు, ప్రక్రియ, ప్రస్తుతి అన్ని అంశాల్లోనూ కవిత్వాన్ని, సమాజాన్ని సవ్య, నవ్య మార్గంలో నడిచి విప్లవం తెచ్చిన విశ్వకవి. ఆయన కవిత్వ వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని పాలకుర్తి ప్రాంతం నుండి అనేకమంది కవులు, రచయితలు, కళాకారులు ఉద్భవించారు. అయితే ఇప్పుడు సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రస్తుత ప్రపంచానికి విస్తృతంగా అందించాల్సిన అవసరం ఉంది. అని పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజు ఆది కవి పాల్కురికి సోమనాథుడి లింగైక్య దినం సందర్భంగా సోమనాథుడి786 వ దీపారాధన కార్యక్రమం, పాలకుర్తి సోమనాథ స్మృతి వనంలో సోమనాథ కళాపీఠం, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ పూజారుల మంత్రోచ్చారణల మధ్య సోమనాథుడి విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నిర్వహించారు.అనంతరం పీఠం అధ్యక్షులు డా. రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి కవులకు, కళాకారులకు, రచయితలకు పుట్టినిల్లు అన్నారు. తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుడు జన్మించిన నేలలో మనం పుట్టడం మన అదృష్టం అన్నారు. ఇంత చారిత్రాత్మక నేలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి అందరితో కలిసి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న సోమనాథ కళా పీఠం కార్యవర్గాన్ని అభినందించారు.ప్రధాన వక్త శ్రీలేఖ సాహితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టి శ్రీరంగ స్వామి మాట్లాడుతూ... సోమనాథుడి కవిత్వ వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. సోమనాథుడి రచనలను ప్రచురించి ప్రచారం చేయడమే కాక, ఆయన ఆయన కవిత్వ విశిష్టతలపై మరిన్ని రచనలు గావించి వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యతను పీఠం కవులు రచయితలు తీసుకోవాలన్నారు. ప్రముఖ సాహితీవేత్త మారేడుకొండ బ్రహ్మచారి (నిధి) మాట్లాడుతూ... ఆనాడే సమాజాన్ని విశ్లేషించి సమ సమాజ స్థాపన కోసం తన శక్తి యుక్తులను రచన వ్యాసంగాన్ని విశిష్టంగా విశేషంగా ధారపోసిన పాలకుర్తి సోమనాథుడు పుట్టిన ఈ నేల, ఈ ప్రాంతం ఎన్నో పుణ్యాలు చేసుకున్నదన్నారు. నిబద్ధత నిమగ్నత కలిగిన ఆదర్శవంతుడు సోమనాథుడని అన్నారు.డాక్టర్ బేతి రమేష్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో సోమనాథుడి చిత్ర పటాలు వేసి విద్యార్థులకు సోమనాథుడి సాహిత్యాన్ని తెలియజేయాలని అన్నారు.డా.రాపోలు సత్యనారాయణ మాట్లాడుతూ, కన్నడ నేలపై ప్రభవించి సమ సమాజం, సామ్యవాదం సాధనకు వీర శైవంను ఒక పరికరంగా స్వీకరించి ప్రజలను మేలు కొలిపిన మహనీయుడు బసవేశ్వరుడు. బసవేశ్వరుని భక్తి తత్వాన్ని తెలుగు దేశాన తెలియ చెప్పిన వాడు మల్లికార్జున పండితారాధ్యుడు. ఈ ఇరువురి దివ్య చరితలను వారి బలగమైన శివ శరణుల కథలను తనివి తీరా వ్రాసి, తన ఇలు వేలుపు పాలకురికి సోమేశునిపై సోమనాథ స్తవం వ్రాసి, ద్విపదకు పద్య పదవిని ఇచ్చి, లక్షణ యుక్తంగా తొలి శతకాన్ని కూర్చిన శతక కారుడు. గద్యలతో, రగడలతో ఉర్రూత లూగించిండు. అలతి ద్విపదలు, అలుకటి మాటలే కాదు, అరుదైన ఛందస్సులు, అబ్బుర పరిచే అక్షర విన్యాసాలు చూపించిండు. తన కాలపు సమాజాన్ని, సంస్కృతిని, కళలను, ప్రకృతిని, విజ్ఞానాన్ని, ఆనాటి సమస్తాన్ని తన కవిత్వంలో ఆవిష్కరించిండు. అంతటి మహత్తరమైన కవి మరొకరు లేరు. సోమనాథుడు తెలంగాణలో పుట్టినా, ప్రాంతానికి పరిమితం చేయలేని విశ్వ కవి అని అభిభాషించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సోమనాథుడు పేరు పెట్టాలి. గతంలో దీనిమీద సోమనాథ కళాపీఠం తీవ్ర కృషి చేసింది. ఏకోన్ముఖంగా ప్రముఖ కవులందరూ ఇదే విషయాన్ని సమర్థిస్తూ వ్యాసాలు రాశారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో డా. మార్గం లక్ష్మీనారాయణ, ఇమ్మడి దామోదర్, డివిఆర్ శర్మ, దేవగిరి రామన్న, దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, గూడూరు లెనిన్, పులి గణేష్, సుదర్శన్ కూరపాటి, రాపాక సత్యనారాయణ, చీదర జగదీష్, మార్గం సాయి సందీప్ తేజ, సమ్మయ్య, ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ వెంకటయ్య, నిరంజన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మార్గం సతీష్



పాలకుర్తి మార్చ్ 14 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం రాజీవ్ చౌరస్తా లోని శ్రీ సాయి ఫోటో స్టూడియోలో శుక్రవారం ఉదయం కస్టమర్ సుమారు 30 వేల విలువగల ఫోన్ మర్చిపోవడంతో చౌరస్తాలో పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ లింగారెడ్డి కి అప్పగించి మానవత్వం చాటుకున్నాడు. సతీష్ ను పలువురు అభినందించారు.

# మత సామరస్యానికి ఇఫ్తార్ విందులు ప్రతీక





## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య : రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని మదీన మజీదులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ముస్లిం సోదర, సోదరీమణులందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉపవాస దీక్షలో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు ధూళిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, వలి హైదర్, మహమ్మద్ రఫీ, మాజీ ఎంపిటిసి గజ్జి ఐలయ్య, బాసని వెంకటపతి,ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పని కల్పించాలని ఎమ్మెల్యేకు హమాలి కూలీల వినతి



శాయంపేట, మార్చి 14, మేజర్ న్యూస్ సూర్య : తమకు పని కనిపించాలని రాణి రుద్రమదేవి హమాలీ యూనియన్ అధ్యక్షులు భోగి కన్నయ్య తోటి హమాలీ సభ్యులతో కలిసి శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గంధ సత్యనారాయణ రావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఆరేపల్లి గ్రామ గోదాంలో 50 మంది హమాలీ సభ్యులం కలిసి పని చేస్తున్నామని, మండలంలోని అన్ని గ్రామాలలోని రేషన్ షాపులలో బియ్యం దింపుటకు ఉపాధి కల్పించి మమ్ములను ఆదుకోవాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావును వేడుకున్నారు. వారి బాధలు అర్థం చేసుకున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు తప్పకుండా ఉపాధి కల్పించి ఆదుకుంటానని, పిఏ శ్రీనివాస్ ద్వారా కలెక్టర్ కు ఫోన్ చేయించగా కలెక్టర్ అందుబాటులోకి రాకపోవడంతో హమాలి వర్కర్స్ ఇచ్చిన వినతి పత్రంపై వారికి పని కల్పించి ఆదుకోవాలని రాసి సంతకం చేసి దానిని కలెక్టర్ కు అందజేయాలని సూచించారు. దీంతో రాణి రుద్రమదేవి హమాలీ సంఘ సభ్యులు ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర కోసం సిద్ధమైన ప్రభ బండి



చెన్నారావుపేట, మార్చి14,మేజర్ న్యూస్ (సూర్య ): ఖాదర్ పేట గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి జాతర కోసం సిద్ధమైన ప్రభ బండినీ జెండా ఊపి ప్రారంభించిన మండల పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బల్నే వెంకన్న,జక్కా అశోక్ అనుముల కుమారస్వామి. కుండే మల్లయ్య.రాజ్ కుమార్ తదితరులు...